జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అధ్యక్షునిగా కోత

విశాలాంధ్ర-పలాస : జిల్లా బాల్ బ్యాడ్మింట్ అధ్యక్షులుగా కోత పూర్ణచంద్రరావు, కార్యదర్శిగా రాజాంకు చెందిన మురళీకృష్ణంరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాజాం తృప్తి రిసార్ట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్నికైన వీరిని జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు సన్మానించారు. ఈసంద ర్భంగా అధ్యక్షులు కోత మాట్లాడుతూ జిల్లాలో బాల్‌బ్యాడ్మింట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నా మని ఈ క్రీడాల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ తరుపు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

శరవేగంగా రోడ్డు అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలంలో శరవేగంగా రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నా మని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం బైపల్లి గ్రామం వద్ద జరుగుతున్న రోడ్డు, కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషితో మండలంలో అన్ని రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్థానికులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్‌ను కలిసిన కలమట సాగర్

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి విశాఖ జిల్లా అనకాపల్లి ప్రాంతంలో కొనసాగుతున్న నారా లోకేష్ యువగలం పాదయాత్ర కెంపు సైట్‌లో లోకేష్‌ను కలిసిన సాగర్ పాతపట్నం నియోజకవర్గంలో పార్టీ కార్యా క్రమాలు అమలు, పార్టీ పరిస్తితిపై సూక్ష్మంగా తాను వివరించినట్లు ఇక్కడ మీడియాకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాగర్ ఫోన్‌లో తెలిపారు.

వైకాపా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా కోట్ని శ్రీను

విశాలాంధ్ర-సోంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా సోంపేట మండలం పాలవలస గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నేత కోట్ని శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు ఆదివారం తెలిపారు. చాలా కాలంగా వైకాపాలో కొనసాగుతూ పాలవలస పంచాయతీ లో పార్టీకి విధేయుడుగా అంకితభావంతో శ్రీనివాసరావు పని చేస్తున్నారు. పదవి పట్ల జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం వైకాపా ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్, ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసుకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

కవితలకు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పరవస్తు చిన్నయసూరి 217 జయతోత్సవం సందర్భంగా కవితలకు చిన్నయ్య సూరి సాహితీ పీఠం - ఉత్తరాంధ్ర అధ్యక్షులు తాళ్లూరి విజయ్ లక్ష్మణ్ కవులనుంచి కవితలను ఆహ్వానిస్తున్నారు. కవితలు చిన్నయ్య సూరి జీవిత విశేషాలు పై వుండాలని ఆ కవితలు తాల్లూరి విజయ్ లక్ష్మణ్ సెల్ నంబర్ కి (9052344684) ఈ నెల 19తేదీ లోగ పంపాలని అధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ఈవేమన తెలిపారు. 20వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు శ్రీకాకుళం కేంద్ర గ్రంథాలయం లో గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా సమక్షంలో కార్యక్రమం జరుతుందని తెలిపారు.

జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీల్లో మాణిక్యపురం విద్యార్థులు

విశాలాంధ్ర-కవిటి : సోంపేట వేదకగా నిర్వహించిన గణిత ప్రతిభా పోటీలలో మాణిక్య పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒరియా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 10వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒడియా మీడియమ్ 10వ తరగతికి చెందిన విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ,చతుర్ధ స్థానాలను కవిత కుమారి సాహు, బి.సుమిత్ర,సాయి లక్ష్మీ దొలాయి,కిరోమణి కైవసం చేసుకున్నారు.9వ తరగతికి చెందిన విద్యార్థులు దినేష్ దొళాయి,యమ్.మనోజ్ కుమార్,సంగీత బెహర వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు.శ్రీకాకుళం మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహి అభినందన సభలో డిప్యూటీ డీఈవో పగడాలమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు తోపాటు ఫల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సుమలత, ఉపాధ్యాయులు బి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దుర్గ్ రైలు పలాస వరకు పొడిగించాలి

విశాలాంధ్ర-పలాస : బిలాయి నుంచి వస్తున్న దుర్గ్ రైలు విజయనగరం వరకే వస్తుందని, ఆ రైలును పలాస వరకు పొగించాలని దుర్గ్ జిల్లా బిజెపి ఎం.పి విజయ్ బద్వేల్‌ను తన స్వగృహంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్దాన కోస్తా తీరప్రాంత ప్రజలందరు వారి జీవన భృతి కొరకు బిలాయిలోనే బ్రతుకున్నారని, పలాస నుంచి బిలాయి వెళ్లే ప్రజలు వేలాది మంది ఉన్నారని, వారి శ్రేయస్సు దృష్ట్యా విజయనగరం వరకు నడుస్తున్న దుర్గ్ రైలును పలాస వరకు పొడిగించాలని ఎం.పిని కలిసి కోరారు. ఆంధ్ర ఉత్కల్ సంఘర్ష సమితి బిలాయి అధ్యక్షులు కర్రి ఉమాశంకర్, ఆంధ్రప్రదేశ్ తరుపున హ్యూమన్ రైట్స్ మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్‌నాయిక్, కళాంజలి కల్చరల్ సంస్థ బిలాయి వ్యవస్థాపకులు కొవిరి రాజు, యువజన సంఘం నేతలు బర్రి జోగారావు, పిట్ట దుర్యోదన, వంక రాజారావులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

అన్న క్యాంటీన్‌కు విరాళం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరుడ పంచాయతీ సర్పంచ్ సూరార ధనలక్ష్మి, జిల్లా తెలుగుదేశం పార్టీ యువత కార్యదర్శి, సామాజిక కార్యకర్త, విద్యా కమిటీ చైర్మన్ దంపతులు తన కుమార్తె చిరంజీవి సంధ్య జన్మదినోత్సవం సందర్భంగా అన్న క్యాంటీన్ కు పదివేల

రూపాయలు విరాళాన్ని అందజేశారు. పేదవాడికి ఆకలి తీర్చాలన్న సుసంక ల్పంతో పేదవాడికి పట్టెడన్నం అందించాలని ధ్యేయంతో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు ఆచెన్నాయుడు ఆధ్వర్యంలో కోటబొమ్మల్లో నడుస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ విరాళాన్ని అందజేసినట్లు జిల్లా యువత కార్యదర్శి దాసురాజు తెలిపారు. ఆదివారం జరిగిన పేదవాడికి అన్నం కార్యక్రమంలో తన జన్మదినోత్సవం సందర్భంగా చిరంజీవి సంధ్య అన్నం వడ్డించారు.

డి.ఎస్. నకరా సేవలు చిరస్మరణీయం

జిల్లా పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి ధర్మారావు

విశాలాంధ్ర-పొందూరు : జాతీయ పెన్షన్ దారుల ఉద్యమ నేత డి.ఎస్.నకరా విశ్రాంత ఉద్యోగులకు చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా పెన్షన్ దారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం ధర్మారావు అన్నారు. ఆదివారం స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన జాతీయ పెన్షన్ దారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సంఘ సర్వసభ్య సమావేశంలో ధర్మారావు పాల్గొని మార్గదర్శనం చేశారు. అలాగే పెన్షన్ దారులకు చట్టబద్ధమైన హక్కు కల్పించి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూడ్ ను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాలని పేర్కొన్నారు.పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తున్నామని స్థానిక ఉప ఖజానా, లెక్కల శాఖ ప్రతినిధి పి.రమణమ్మ అన్నారు.పెన్షన్ దారులు రానున్న జనవరి, ఫిబ్రవరి నెలల్లో జీవిత ధ్రువపత్రాలను బయోమెట్రిక్ విధానంలో పూర్తి చేయాలన్నారు.విశ్రాంత వైద్యాధికారులు డా.వై.మల్లిబాబు, డా.డి.వి.ఎస్.ప్రకాశరావు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ తీసుకుంటే వృద్ధాప్యం శాపం కాదన్నారు. మధుమేహ వ్యాధి నియంత్రణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.విశ్రాంత ఉద్యోగుల ప్రాంతీయ సంఘం కార్యదర్శి వి.సూర్యప్రకాశరావు,దండా సూరిబాబు, బి.సూర్యనారాయణ, వి.వి.గోపాలరావు పాత్రో, వై.అప్పలరాజు, కూన కృష్ణారావు, బొడ్డేపల్లి జనార్దనరావు తదితరులు మాట్లాడారు. ఇదే వేదికపై సీనియర్ విశ్రాంత ఉద్యోగులు వి.వి.గోవిందరావు, బి.వీరభద్రస్వామి, పాలిశెట్టి లక్ష్మి,వంకాయల బాబూరావు, కె.కృష్ణారావు, మాడుగుల ఆనందరావు,పి.కూర్మినాయుడు, గుంటుకు బుచ్చిబాబు, మాడుగుల మోహనరావులను ఘనంగా సత్కరించారు. తొలుత జాతీయ పెన్షన్ దారుల ఉద్యమ నేత దివంగత డి.ఎస్.నకరా చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

రాజ్యాంగం రచించింది దళితుల కోసం కాదు, అణగారిన ప్రజల కోసం : ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం : అంబేద్కర్ రాజ్యాంగం రచించింది దళితుల కోసం కాదని, అణగారిన ప్రజలకోసం భారతీయుల కోసమని బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ దేశరాజకీయ పరిస్థితులు -బహుజనల పాత్ర అన్న అంశం మీద ఏర్పాటు చేసిన సదస్సులోవారి ఆహ్వానంమేరకు పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్). ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘంలో వెనుకుబాటు తనం అనే దాన్ని దూరం చేయడానికి ఉన్న ఏకైక మార్గం చదువు ఒక్కటే అని, రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుని అన్ని రంగాలలో రాణించడానికి బహుజనులు కృషి జరపాలని, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో ఉన్నవారు చొరవ చూపి ప్రయత్నం చేస్తే అసమానతలు రూపుమాపగలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాము మాస్టర్, ముక్కు ఆదినారాయణ, కుసుమ, తదితర నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదులు ఐక్యతతో మెలగాలి

- న్యాయ శ్రీ అవార్డు గ్రహీత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు
- ఘనంగా వనభోజనం మహోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: న్యాయవాదుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని న్యాయ శ్రీ అవార్డు గ్రహీత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. మండలంలోని వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆత్మీయ సమావేశం, వనభోజనం మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఘనబోయిన మాత్రమే నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిత్యం కేసులు, కోర్టు విధులు నిర్వహిస్తూ ఒత్తిడితో ఉండే న్యాయవాదులకు ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. న్యాయవాదులు, కోర్టు గుమస్తాలు, కోటి సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వనభోజన మహోత్సవంలో పాల్గొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారన్నారు. అనంతరం మనోరంజని మ్యూజిక్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయని చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో న్యాయవాదులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని సూర్యారావు అన్నారు. ఈ వన బోజన మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శిష్ట్ రమేష్, పొన్నాడ రాము, మామిడి క్రాంతి, ఆగూరు ఉమామహేశ్వర రావు, చౌదరి లక్ష్మణరావు, సనపల హరి, కూన అన్నంనాయుడు, కృష్ణంరాజు, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ఏపీటీయఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుభాష్ బాబు

విశాలాంధ్ర-మందస : సుదీర్ఘ కాలం అపరిష్కృతం గా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుభాష్‌బాబు అన్నారు. ఆదివారం మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందసలో జరిగిన శాఖ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు అటు అంగన్వాడీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చే విధంగా ప్రభుత్వం చేస్తోందని ఆయన వాపోయారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్యల యిన సీపీయస్ మరియు జీ పీ యస్ రద్దు, నూతన పిఆర్‌సి ప్రకటన, పెండింగ్ డిఏలు విడుదల, ఎస్-ఎస్ఏ ఉద్యోగుల జీతాలు చెల్లింపు, ఉపాధ్యాయలకు ప్రతీనెల ఒకటో తేదీన జీతాల చెల్లింపు వంటి ప్రధాన సమస్యల పై చర్చించారు. అనంతరం ఏపీటీయఫ్ మందస శాఖ ఆధ్వర్యంలో మండలంలో పనిచేసి గత కొద్దిరోజుల క్రిందట స్వర్గస్తులైన ఉపాధ్యాయులు జి.కృష్ణ ప్రశాంతి, ఇంటిబెహర కురా, బి.నవ్యతో పాటుగా ఉభయ గోదావరి జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ శ్రీ షేక్ షాబ్జి అకాల మృతిపట్ల నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు గవ్వ భీమరావు, ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం : గౌరవ అధ్యక్షులుగా కర్రి పాపారావు, మండల అధ్యక్షులుగా సవర.కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్రి సుందరరావు, ఉపాధ్యక్షులుగా బమ్మిడి. భైరాగి, సింహచలపతి, పీటీజి గైర్వాణి, డి.రామారావు, మండల కార్యదర్శులుగా పి.పూర్ణచంద్ర, డి.మోహనరావు, యస్. కోటేశ్వరి, వైకుంఠ బెహారా, జిల్లా కౌన్సిలర్లుగా యన్. కరుణాకర్, వి.వి.వరప్రసాద్, సుశాంత్‌కుమార్ రౌలో, డి.వైకుంఠరావు, బి.తిరుపతిరావు, డి.చంద్రశేఖర్, బి.రామారావు, యస్.ఢిల్లీశ్వరరావు, కె.జగదీశ్వరరావు, కె.ధనరాజు, పి.సత్యం, శ్యామల గౌరీ, హరితా రాణి, యస్. కె.హమీద్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కె.చిరంజీవి, మెంబెర్లుగా డి. వేణుగోపాల్, యస్.కె.హమీద్, డి.సంతోష్ కుమార్, అకడమిక్ కమిటీ కన్వీనర్‌గా, యన్.గణేశ్వరరావు, టి.ఉమాపతి, మంజుల మహారణా, యస్.అప్పల రాజు, యస్. కె.హానిఫా, టి.ఈశ్వరరావు, పి.తాతారావు, ఇతర కమిటీలకు గాను కార్యవర్గ సభ్యులుగా యం.దామోదరరావు, యస్ జగన్, డి.త్రివేణి, యన్.విజయలక్ష్మి, యస్.మాధవి, ఐ.తనుజా, యం.చిత్రసేన్ ను ఎన్నుకున్నారు.

నేడు గరిమెళ్ళ పేరిట ప్రత్యేక తపాలా ముద్రిక విడుదల : గరిమెళ్ల వంశీయులు హాజరు

విశాలాంధ్ర -పోలాకి : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ పేరిట ప్రత్యేక తపాలా ముద్రిక విడుదల చేస్తున్నట్లు గరిమెళ్ల సత్యనారాయణ జయంతోత్సవాల నిర్వహణ కమిటీ నిర్వాహకులు తెలి పారు. ఆదివారం నిర్వాహ కులు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రత్యేక తపాలా ముద్రికను ఆయన వర్ధంతి సందర్భంగా నేడు విడుదల చేయనున్నట్లు చెప్పారు. అనంతరం గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.ఎ.ఎన్. భుక్త, బాదాన రాజు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కల నేడు తీరనుందని గరిమెళ్ళకు సముచిత స్థానం కల్పించిన భారత ప్రభుత్వంకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సంద ర్భంగా తపాల ముద్రిక ప్రారంభో త్సవ కార్యక్రమానికి గరిమెళ్ల సత్యనారాయణ కుటుంబ వంశీ యులు పాల్గొననున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వ తపాలాశాఖ సౌజన్యంతో గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్, గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రియాగ్రహారంలో తపాలా ముద్రిక విడుదల కార్యక్రమం జరుగనుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి, శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, విశిష్ట అతిథిగా విశాఖపట్నం రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కల్నల్ వెలుగోటి రాములు, గౌరవ అతిథిగా జిల్లా తపాలా పర్యవేక్షణాధికారి పిల్లా శ్రావణ్ కుమార్ గరిమెళ్ళ విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు వి.జి.కె.మూర్తి పాల్గొననున్నట్లు వారు తెలియజేశారు. దేశంలో వివిద ప్రాంతాల నుండి గరిమెళ్ళ సత్యనారాయణ బంధువులు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కానున్నారని వారు తెలియజేసారు. సాహితీ అభిమానులు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలాస: పౌరహక్కుల సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 31న శ్రీకాకుళం బాపూజీ కళామందిరంలో పౌరహక్కుల సంఘం మహాసభలను నిర్వహించడం జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పత్తిరి నరేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం కాశీబుగ్గ ఆశ్రమం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరహక్కుల హక్కుల సంఘం ప్రజల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలను చేపట్టిందని, అణిచి వేయబడుతున్న పౌర హక్కులను కాపాడేందుకు అనేక రూపాలలో పోరాటాలు చేపట్టిందన్నారు. రైతన్న కార్మిక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకై అనేక ఉద్యమాలలో పాల్గొని గొంతు వినిపించిందన్నారు. విధ్వంసకర ప్రాజెక్టులకు, బావనపాడు పోర్టుకు వ్యతిరేకంగా అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచే సామాజిక బాధ్యతను పౌర హక్కుల సంఘం తీసుకుందన్నారు. ఎన్ఐఎ సంస్థ సోదాల పేరుతో ఇళ్లపై పడి ప్రజలకు చేస్తుందేమిటని ప్రశ్నిస్తు వీటిపై పోరాటలు చేయడంలో పౌరహక్కుల సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. అందువలన ప్రజలు, మేధావులు, బుద్ధజీవులు, జర్నలిస్టులు, కళాకారు లందరూ ఈ మహాసభలో పాల్గొని సభలను వి జయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిండి వెంకటరావు, సహాయ కార్యదర్శి సోమనాదం, కార్యవర్గ సభ్యులు వైకుంఠరావు, క్రిష, సురచంద్రధీరావు, దానయ్య, డిల్లీరావు, మురళి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బకాయిపడ్డ కరువు భత్యం, అరియర్లు వెంటనే చెల్లించాలి : పెన్షనర్ల సంఘం డిమాండ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రిటైర్డ్ ఉద్యోగుల, పెన్షనర్లకు ప్రభుత్వం బకా యి పడ్డ కరువు భత్యం, అరియర్లు వెంటనే చెల్లించాలని అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురవరపు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్దన్ రావు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. జాతీయ పెన్షనర్ డే సందర్భంగా స్థానిక ఈ ఎస్ ఎస్ ఎన్ కళ్యాణ మండపం లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎస్ టి ఓ ఎస్ సువర్ణ రాజు మాట్లాడుతూ పెన్ష నర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. లైఫ్ సర్టిఫికెట్లు ఎస్ టి ఓ కార్యాలయం వద్ద జనవరి 24 నుంచి ఫిబ్రవరి 24 వరకు నమోదు చేస్తామని దీన్ని పెన్షనర్లు అందరూ సద్వినియోగ పరుచు కోవాలని కోరారు. సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రావు ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను హెచ్ వి సత్య నారాయణ ప్రవేశపెట్టారు. సంఘ గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ప్రజా వ్యతి రేక విధానాలు అవలంబిస్తున్నారని దుయ్య బట్టారు. స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ బి అనంత నారాయణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రత్యేక కౌంటర్ ద్వారా బ్యాంకు సేవలందిస్తా మన్నారు. సమావేశంలో 14 మంది సీనియర్ పెన్షనర్లకు ఎస్ టి ఓ సువర్ణరాజు చేతుల మీదుగా సత్కరించారు. వివిధ కళలలో పురస్కారాలు పొందిన పదిమందికి కూడా సత్కరించారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులతో పాటు కె.వి రాజారావు వందన సమర్పణ చేశారు.

మాట తప్పిన జగన్ సర్కార్‌కు చరమగీతం పాడండి

మిడ్డే మిల్స్ వర్కర్స్కు కామ్రేడ్స్ పిలుపు

విశాలాంధ్ర-పొందూరు: ఎన్నికల్లో ఇచ్చినహామీలను మరచి కళ్ళబొల్లి కథలుతో కహానీలు చెప్పే జగన్ సర్కారకు చరమగీతం పాడండని ఆంధ్రప్రదేశ్ మధ్యాన్న భోజనపథకం కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు రాంబిల్లి సత్యనారాయణ, జిల్లా మహిళా సమేక్య అధ్యక్షురాలు పి. ప్రభావతి సర్కార్ తీరుపై మండిపడ్డారు. స్థానిక ఎం ఇ ఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల మధ్యాహ్న భోజనపథకం వర్కర్స్ సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలామైనారన్నారు. నాడు చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించి, వై సి పి అధికారంలోకి వస్తే వంట కార్మికులకు శ్రమకు తగ్గా ఫలితం కల్పిస్తామన్నా మాట ఇచ్చి మరిచారని దుయ్యబడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే 10వేలు కల్పిస్తామని ఇచ్చిన మాటలు నీటిముటలేనా అంటూ ప్రశ్నించారు. పెరిగిన ధరలుకు అనుకూలంగా మెస్ బిల్లులు అందివ్వాలని కోరారు. గౌరవవేతనం సకాలంలో చెల్లించాలని డిమేండు చేసారు. కార్మికులకు పి ఏఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో గంగిరెడ్ల రమాదేవి, తోలపి లక్ష్మి మాట్లాడారు.

వైపరీత్యాలను మానవ శక్తితో ఎదుర్కోవచ్చు

డిజాస్టర్ మేనేజర్ మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: "ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే అనర్థాలను మానవ శక్తి సామర్థ్యాల ద్వార ఎదుర్కో వచ్చని, ముఖ్యంగా ప్రమాదం జరిగిన మొదటి గంట లో సమయస్ఫూర్తి గా ఎదు ర్కోవాల్సి ఉంటుంది" అని జిల్లా సత్య సాయి సేవా సంస్థల డిజాస్టర్ మేనేజ్మెంట్ ఇంఛార్జి బల్లి మల్లేశ్వర రావు మాస్టర్ అన్నా రు. ఆదివారం ఎనంపేట - అక్కుల పేట సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆమదాలవలస జోనల్ యూనిట్స్ కలిసి ఏర్పాటు చేసిన ట్రైనింగ్ లో ఆయన కీలక ఉపన్యాసం ఇచ్చారు. ఇందులో ఫస్ట్ ఎయి డ్, అగ్ని ప్రమాదం, గాస్ స్టవ్ ప్రమదాల లో ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. జోనల్ కన్వీనర్ ఎం. జనార్ధన రావు నేతృ త్వం లోని జరిగిన సమావేశంలో జిల్లా యూత్ కో ఆర్డినేటర్ ఏ. శివ కుమార్, జాయింట్ యూత్ కో ఆర్డినేటర్లు సాయి కృష్ణ, లిఖిల్, ఎన్. జ్యోతి, ట్రైనర్ ఎల్. రాజా, దామోదర్, జిల్లా పి.ఎస్. ఇంఛార్జి శ్రీనివాస్, జిల్లా బాల వికాస్ ఇంఛార్జి శశి కాంత్, జోనల్ యూత్ ఇంఛార్జి లు పవన్, నదియా, చరణ్, సమితి కో ఆర్డినేటర్లు వెంకట రావు, పోలినాయుడు, శ్రీదేవి, షణ్ముఖ రావు తో పాటు భజన మండలి కన్వీనర్లు వెంకట్రావు, సింహాచలం, తోలాపి కన్వీనర్ హరిబాబు, పి. ఎస్. మెంబెర్స్, యూత్ పాల్గొన్నారు.

లోకేష్ యువగలం ముగింపు సభకు కార్యకర్తల తరలింపు

పాతపట్నం నుండి ఐదు బస్సులు, పలు కార్లతో ఏం.జి.ఆర్ టీమ్

విశాలాంధ్ర-కొత్తూరు : ఈనెల 20 తేదీన తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సాగిస్తున్న యువగలం పాద యాత్ర ముగింపు సందర్భంగా పోలిపల్లి తగరపు వలస వద్ద ఏర్పాటు చేస్తున్న బారీ బహిరంగ సభ కు పాతపట్నం నియోజిక వర్గం నుండి పెద్దయెత్తున కార్యకర్తలు ను తరలించడానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు ఇక్కడ నుండి రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ బలంగా ఆశిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందా రావు (ఎంజీఆర్) ఏర్పాట్లు చేస్తున్నారు నియోజివర్గంలోని అయిదు మండలాలు కొత్తూరు, హిరమండలం, ఎల్.ఏన్.పేట, పాతపట్నం, మెలియాపుట్టిలకు చెందిన తన అనుచరులు పార్టీలోని కొందరు ముఖ్య నాయుకులుతో సమావేశం అయినారు. ఎన్నికలముందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువగలం పాదయాత్ర ముగింపు బారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి మనం కృషి చెయ్యాలని ఎంజీఆర్ కేడర్‌కు పిలుపు నిచ్చారు నియోజికవర్గంలోని ఐదు మండలాలుకు మండలం కు ఒకొక్క బస్ వంతున ఐదు బస్‌లు 20 తేదీ ఉదయం కు సిద్దంగా ఉంటాయి అని ఎంజీఆర్ ఆయా మండలాల పార్టీ కేడర్ కు తెలిపారు ఈ బస్ ల్లో తరలి వెళ్ళాలి అని సమాచారం ఇచ్చారు ఈబస్సులో నే కాక పెద్ద సంఖ్యలో కార్లుతో కూడా యువగలం ముగింపు సభకు వెళు న్నట్లు కేడర్‌కు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్రంలో చంద్రబాబు పాలన రాకపోతే ఈ రాష్ట్రంలో సామాన్యులు బతకడం కష్టం అవుతుందని, ఇప్పటికే రాష్ట్రం మరో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, చంద్రబాబును గెలిపించి రాష్ట్రాన్ని కాపాడు కుందామని టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం మండలం కిష్టుపురం గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. అలాగే ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇందులో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు, పిల్లలను స్కూల్స్‌కు పంపే తల్లుల కొరకు పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాలు ద్వారా ఎంత లబ్ధిచేకూరుతుందని ఒక పత్రం మీ (బ్రాండ్) రాసి ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేస్తున్నాము అంటే చంద్రబాబు చిత్తశుద్ధి ఏంటనేది ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడును గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిఎల్‌వో పాగోటి ముత్తంరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం చీపుర్లపాడు, కోటబొమ్మాళి, తిలారు, సరియాపల్లి తదితర గ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

అంగన్‌వాడీల ఘోష పట్టదా...?

6వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు దిగినా బెదరకుండా అంగన్‌వాడీల సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు స్పష్టం చేశారు. వేతన పెంపు, గ్రాట్యుటీ, బకాయి సెంటర్ల అద్దెలు, టీఏ, డీఏలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్‌ల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 6వ రోజు కొనసాగింది. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా జరుగుతున్న అంగన్వాడీ సమ్మెదీక్షలు ఆయప పాల్గొని అంగన్‌వాటీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సంఘం నేత దుంపల సుదర్శన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని, తమ డిమాండ్లు న్యాయమైనవని, చాలా సార్లు విజ్ఞాపనలు ఇచ్చినా పరిష్కరించకపోవడంతో విసిగిపోయి సమ్మెలోకి దిగామని, ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలపై చర్యలు జరిపి పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం సరికాదని అంగన్వాడీలు తెలిపారు. బలవంతంగా అంగన్‌వాడీ కేంద్రాలను తాళాలను పగల గొట్టాలని చూడడం దుర్మార్గమైన చర్యయని, ఇలాంటి మొండి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అంగన్వాడీ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కా చెల్లెమ్మలు కష్టాలు తీరుస్తామంటూ గొప్పలు చెప్పే సిఎం జగన్‌కి అంగన్‌వాడీలు రోడ్లపై చేస్తున్న అందోళనలు కనిపించడం లేదా అంటు ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరసనలు తెలిపే హక్కును కూడా వైసిపి ప్రభుత్వం హరిస్తోందన్నారు. ధర్నాలు చేయనికుండా పోలీసులతో అడ్డుకునే సంస్కృతి తీసుకురావడం విచారకమన్నారు. అంగన్వాడీ వరక్కర్లు చేపట్టిన సమ్మెను అణిచివేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని గుర్తుచేశారు.

జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం చేపడుతున్న జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించటం జరుగుతుందని స్థానిక మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం మేజరు పంచాయతీ పరిధిలో సీతన్నపేట, ఉప్పరపేట గ్రామాలకు ఇంటింటికి కుళాయిలు కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామాలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పనలో భాగంగా ఇంటింటికి మంచినీరు. డ్రైనేజీలు, సీసీరోడ్డు నిర్మించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతయ్య ఫౌండేషన్‌కు విరాళం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట సమీపంలో వృద్ధులు, అభాగ్యులు, అనాధలకు విశేష సేవలందిస్తున్న సీతయ్య ఫౌండేషన్‌కు సోంపేటకు చెందిన సాన నాగరాజు, నారాయణమ్మ దంపతులు ఆదివారం 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అలాగే బారువ గ్రామానికి చెందిన బత్తుల భోగేశ్వరరావు పది వేల రూపాయల విరాళం అందజేశారు. ఆశ్రమ ప్రాంగణంలో నిర్మితమవుతున్న ఆదిత్య నిలయానికి సహాయంగా అందజేసినందుకు పౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహనరావు సోదరులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్.అర్.ఐ రామ్‌కి అవార్డులు ప్రధానం

విశాలాంధ్ర-పొందూరు : మండలం రాపాక గ్రామంలో దుబాయిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న కొంచాడ రామకృష్ణ ఏర్పాటుచేసిన ఎన్.అర్.ఐ రామ్‌కి టాలెంట్ అవార్డ్స్-2023 ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ఆదర్శ రైతులు, వివిధ సామాజిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి, కొత్తగా ఉద్యోగాలను పొందిన వారికి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, పిసిని చంద్రమోహన్, ఆనెపు రామకృష్ణ, రేలారే రేలా రఘు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా రుద్రాభిషేకం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవస్థాన ఆవరణములో దేవాలయ అర్చకులు శంకర్ రౌళో,నిరంజన్ రౌళో గురు స్వాములు ఆధ్వర్యంలో శివ స్వాముల 38వ దీక్ష విరమణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం దాదాపు 111 మంది మహిళలు చే రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ధనస్సు సంక్రమణ పూజలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జగతి గ్రామంలో మర్ల పొలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ధనస్సు సంక్రమణ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం అర్చకులు రాజు స్వామి ఆధ్వర్యంలో వేకువజాము నుండి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మహిలాలచే కుంకుమ పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఎంపీ జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఉదయం 10 గంటలకు టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రామ్మోహన్‌నాయుడు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించటం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ తెలిపారు. టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

డా.కుమార్ నాయిక్‌కు బిలాయి వాణి పురస్కారం

విశాలాంధ్ర-పలాస: బిలాయి వాణి 27వ వార్షికోత్సవం సందర్భంగా జగన్నాధ భవన్ సెక్టార్ పోర్‌లో డాక్టర్ కుమార్ నాయిక్‌కు బిలాయి వాణి పురస్కారం ప్రధానం చేశారు. జానపద కళలు, వాటి మనుగడ పట్ల కృషి చేసినందుకు గాను ఇటీవల డాక్టరేట్ కూడా కుమార్ నాయిక్ అందుకున్నారు. ఈ సందర్భంగా జార్ఖండ్ రాష్ట్ర బిలాయిలో అధ్యక్షులు లండ రుద్రమూర్తి, కార్యదర్శి సాగూరు నారాయణస్వామి, మురిపెల్లి బాబూరావు, ప్రగతిశీల లేఖ సంఘ్ జాతీయ అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ, జనవాది సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు పరదేశి రామ్ శర్మ, ప్రవాసాంధ్ర తెలుగు థియేటర్స్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అరసం రాష్ట్ర కార్యదర్శి పల్లూరి శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

గణితంలో అక్షయ ప్రతిభ

విశాలాంధ్ర-పోలాకి : జిల్లాలో నిర్వహించిన సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలో అక్షయ ప్రతిభ సాధించింది. పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పదవ తరగతి విద్యార్థిని కోరాడ అక్షయ 7వ ర్యాంక్ సాధించింది. ఆదివారం శ్రీకాకుళంలో జరిగిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో జిల్లా విద్యాశాఖ అధికారుల చేతులమీదుగా బహుమతి అందుకుంది.ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు ఆర్.లక్ష్మీ, గణిత ఉపాధ్యాయులు భాను ప్రకాష్, గంగరాజు పలువురు అధ్యాపకులు అభినందించారు.

ఎమ్మెల్యేతో ఎఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-హిరమండలం : పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అధ్యక్షతన ఆదివారం సాయింత్రం హిరమండలం పెద్ద కోరాడ జాంక్షన్‌లోని ఓ కళ్యాణ్ మండపంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సారిపిల్లి నిరూష హరి, వైస్ చైర్మన్‌గా బి భాస్కర్ రావు తో పాటు 15 మంది డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ మూడు మండలాలు అనగా ఎల్ ఎన్ పేట, కొత్తూరు, హిర మండలం నకు చెందినది మూడు మండలాల కు చెందిన వారినే మండలం నకు 5 గురు చొప్పున నియమించడం జరిగింద, మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పదం లో నడిపించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయలకు అతీతంగా పాలన అందించి ప్రజలమన్ననలు పొందు తున్నారన్నారు. సీఎం జగనన్నను మళ్ళీమళ్ళీ సీఎంగా నిలబెట్టు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, సారిపిల్లి ప్రసాదరావు, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు ఎ ఎం సి సెక్రటరీ ఎం కాళేశ్వరరావు.. సూపర్ వైజర్ కె ఆలేజా, ఎఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత చిరుద్యోగికి ఘన సన్మానం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగ సంఘంలో సభ్యునిగా ఉంటూ చిరుద్యోగిగా ఆర్‌అండ్‌బి శాఖలో పదవి విరమణ చేసి సంఘ కార్యకలాపాల్లో నిరంతరం విశేషంగా కృషి చేస్తున్న ఆబోతుల నారాయణమూర్తికి ఆదివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఆయన సేవలను సంఘ ప్రతినిధులు, సభ్యులు కొనియాడుతూ అభినందించారు. సోంపేట సమీపంలో సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమ ఆవరణలో వనభోజనాల కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా నారాయణమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రేమసాయి వృద్ధాశ్రమంలో లోతుగెడ్డ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హిరమండలం : పాతపట్నం నియోజకవర్గం లో లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు, సోదరులు లోతుగెడ్డ ఇందిర రామ్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 3వ రోజు లోతుగెడ్డ తులసి వర ప్రసాద్‌రావు సోదరులు లోతుగెడ్డ ఇందిర రామ్ ఆధ్వర్యంలో ఆదివారం హిరమండలం ప్రేమసాయి వృద్ధాశ్రమమంలో వృద్ధులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పళ్లు, స్వీట్లు పంపణీ కార్యక్రమం చేశారు. వృద్ధులందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు వచ్చే నెల నుండీ పించన్ 3వేల రూపాయిలుకు పెంచి పెద్ద కొడుకులా మమ్మల్నీ ఈ వృద్ధాప్య సమయంలో మాకు అండగా ఉన్నటువంటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మళ్ళీమళ్లీ ఈ ఆంధ్రరాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి బెహరా వెంకట సత్యనారాయణ, పింద్రువాడ సర్పంచ్ మండ దండాసి, శిమ్మ సన్యాసి, గూడెన దాలయ్య, శిమ్మ బాబుజి, కరణం మాధవరావు, తూలుగు తేజ, యేసు బాబు, పొగిరి దుర్గాప్రసాద్, జిల్లా మాజీ వ్యవసాయ సంఘం సలహ సభ్యులు,కొయిలాపు సంజీవరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ వడమ శ్రీను, లోతుగెడ్డ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికై నిత్యం రోడ్డుపై గోతులు

- నిలువరించని నీటి చౌర్యం
- చోద్యం చూస్తున్న అధికారులు
- పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: నిత్యం తాగునీటి సరఫరా పైపులైను మర మ్మత్తుల పేరిట రోడ్డుపై గోతులు తవ్వే క్రమం లో ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదు రవుతున్నాయి. అంతేకాకుండా మరమ్మతు లు చేసిన రెండు మూడు గంటల వరకు నీటి సరఫరా లో మురుగునీరు విడుదల కావడం పట్టణ వాసులకు ఇబ్బంది కలిగిస్తుంది. పట్ట ణంలో 20 శాతం కుళాయిల కు మోటార్లు బిగించి తాగునీటి చౌర్యానికి పాల్పడు తున్న ప్పటికి అధికారులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు. ఇదేమని తెగించి కొన్ని మోటారు లను సీజ్ చేసిన తరుణంలో కనీసం ఆఫీస్ వరకు కూడా వెల్లకముందే నేతల మౌఖిక ఆదేశాలతో తిరుగు ముఖం పడుతున్నాయి. దీంతో నీటి దొంగతనానికి పాల్పడిన దొంగలు మరింత రెచ్చిపోయి నిరంతరం మోటార్నీ వినియోగించడం తో సమితి ల నాటి పైపు లైన్ ఎప్పటికప్పుడు మరమ్మతులకు గుర వుతున్నాయి. పట్టణంలో నూతన పైపులైను నిర్మాణానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపించి నప్పటికీ అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం కారణంతో పనులు ముందుకు సాగటం లేదన్న విమర్శలు ఉన్నాయి. పాలకులకు ఓట్లు సీట్లు తప్ప నిత్యం ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు కనిపించడం లేదా అని పలువురు ఆక్షే పిస్తున్నారు. నిరంతరం మున్సిపల్ సిబ్బంది ఏదో ఒకచోట పైపులైన్లు మరమ్మత్తు తో రోడ్డుపై గోతుల తవ్వుతూ కనిపి స్తుండటం సర్వ సాధారణ మైంది. ఇటీవల లక్ష్మీ నగర్ రోడ్డుపై పాత పైపులైను ఉండగా దానిపై ఓ వ్యాపారి భవంతి నిర్మించారు. పాతకాలం నాటి పైపులైను బీటలు వాడటం ఆ వ్యాపా రి ఇంట్లో నీరు ప్రవహించడంతో అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. ఆ ఇంటి పొడుగు నా ఉన్న లైన్ బంద్ చేసి ప్రత్యేక మార్గం ద్వారా తాగునీటి సరఫరా అందించారు. ఇందుకు అయిన ఖర్చును మున్సిపల్ అధికారులే భరించ గా వ్యాపారి వద్ద నుంచి మాత్రం కొంత మొత్తం చేతులు మారింది. అప్పట్లో ఈ విషయం చర్చనీయాంశం అయింది. మోటార్లతో నీటిని తోడుతుండ డంతో ఎక్కడికక్కడ లీకేజీలు బయలు పడుతు న్నాయి. ప్రజలకు శుద్ధ జలం పంపిణీ చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ ఈ మరమ్మత్తులకే సరిపోతుందని కొంతమంది అధికారులు అంటున్నారు. పూర్తిస్థాయి కొత్త పైపులై నిర్మాణం చేసేందుకు డిజైన్లు పూర్తి చేసి నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. ఎక్కడికక్కడ లీకులు కావడంతో వాటిని రిపేర్ చేసేందుకు కోతులు తవ్వాల్సి వస్తుంది. పట్టణంలో పెద్ద మనుషులుగా వ్యవహరిస్తున్న కొందరు మోటార్లతో తాగు నీటి చౌర్యానికి పాల్పడడంతో ఈ దుస్థితి ఏర్పడుతుంది. కట్టడి చేయాల్సిన అధి కారులు మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. పెద్ద మనుషులు ముసు గులో మోటర్లు వినియోగిస్తున్న వారిని అధికారులు ధృతరాష్ట్ర పాలన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరమ్మతులన్నీ కంప్లైంట్ బుక్ లో లిఖించి ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిసింది. మోటార్లను నిలువరిస్తే మరమ్మతుల అరికట్టవచ్చని అధికారుల పాలు మోర్లు

పెద్దల వద్ద విన్నవించినప్పటికీ మాపైనే తిరుగు సమాధానాలు ఇస్తావా అంటూ తిరగబడ్డ సందర్భాలు లేకపోలేదు. అధికారులు అధికార పార్టీ కార్యకర్తలకు తలకి పనిచేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సిగ్గుపడాల్సిన సందర్భాలు గా ఉన్నాయి. నిత్యం ప్రజాస్వామ్యం పరిఢవిల్లే లా ప్రసం గాలు ఊదరగొట్టే నేతలు ప్రజా సమస్యలపై ఎందుకు స్పందించరంటూ ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు. ఈ విషయమై పబ్లిక్ హెల్త్ ఈ ఈ సుగుణాకర రావును వివరణ కోరగా 5.5 కోట్ల విలువతో ప్రతిపాదనలు పంపిం చామని మంజూరు అయిన వెంటనే పాత పైపులు తొలగించి కొత్త పైపులు వేసేందుకు డిజైన్ చేశామని వివరించారు. తాగునీటి చౌర్యం పై వివరణ కోరగా సమాధానం దాటవేశారు.

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీఐటీయు నాయకులు తేజేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులను మానుకొని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 18న ఆర్డీవో కార్యాలయాల వద్ద ప్రదర్శనలు, ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేజేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా మొండిగా వ్యవహరించడంతో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలంతా ఆరవ రోజు సెంటర్లు మూసివేసి సమ్మెలో పాల్గొనడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరవధిక సమ్మె శిబిరాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో కళ్ళు, చెవులు మూతి మూసుకొని అంగన్వాడీలు వినూత్నంగా నిరసన తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్నా కనిపించని వినిపించని, వేతన పెంపుదలపై మాట్లాడని ప్రభుత్వానికి కళ్ళు చెవులు, మూతి మూసుకొని నిరసన తెలియ చేయడం జరిగిందని అన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, నిత్యావసరాల ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణా కంటే రూ. 1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేరలేదని అన్నారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చినప్పటికీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యటంలేదని అన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ శ్రీకాకుళం ప్రాజెక్ట్ నాయకులు టి.రాజేశ్వరి, కే. ప్రమీలదేవి, ఈ.అప్పలనరసమ్మ, జి.రాజేశ్వరి, కృష్ణభారతి, సుశీల, మల్లేశ్వరి, రోజా, లక్ష్మి ,ఎన్ పార్వతి చిట్టితల్లి ఎం.నాగపద్మ, ఎస్.దమయంతి తదితరులు పాల్గొన్నారు.